**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్**

**సి.యం.ఏ.నెంబరు.382/2016**

**తీర్పు: (గౌరవనీయలైన** న్యాయమూర్తి *శ్రీ.సి.వి. నాగార్జున రెడ్డి ద్వారా వెలువడినది)*

ఉభయ పక్షాల న్యాయవాదుల సమ్మతితో మధ్యంతర దశలో ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలును విచారణకు స్వీకరించాము. దావా షెడ్యూల్ ఆస్తులను విభజించి అందులో 1/6 వంతు తనకు స్వాధీన పరచాలని కోరుతూ అప్పీలుదారు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్లోని 14వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో (సంక్షిప్తంగా 'దిగువ కోర్టు') ఓ.యస్.నెం.139/2015 దాఖలు చేశాడు. దావా పెండింగులో ఉండగా షెడ్యూల్ ఆస్తులను అన్య వ్యక్తులకు (థర్డ్ పార్టీస్) అన్యాక్రాంతం చేయకుండా ప్రతివాదులను నిరోధిస్తూ ఉత్తర్వులను జారీ చేయాల్సిందిగా కోరుతూ అప్పీలుదారు ఐ.ఏ.నెం.109/2015 కూడా దాఖలు చేశాడు. దావా షెడ్యూల్ ఆస్తులు ఉమ్మడి నిధులతో గాని లేక పూర్వీకులు ఆస్తుల వల్ల విక్రయ లాభం పొంది కొన్నాడన్న విషయం నిరూపించేందుకు ఎలాంటి సాక్ష్యం లేదంటూ దిగువ కోర్టు విచారణకు ముందు గానే నిర్ణయించి (ప్రైమా ఫేష) సదరు అర్జీని దిగువ కోర్టు 13-11-2015న కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2. దావా పెండింగులో ఉండగా ఆస్తుల అన్యాక్రాంతనికి ప్రతికూలంగా ఇంజంక్షన్ మంజూరు చేయడానికి కారణాలు మా అభిప్రాయంలో దావా స్వరూప స్వభావాలు మరియు పార్టీల మధ్యన ఉండే బాంధవ్యాల ఆధారంగా మార్పు చెందుతాయి. అప్పీలు దారు ఒకటో ప్రతివాది కుమారుడు మరియు 2 నుంచి 5 ప్రతివాదుల సోదరుడు అనే విషయం నిర్వివాదాంశం. అసలు ఉమ్మడి కుటుంబమనేది ఉందా, ఉంటే, ఉమ్మడి కుటుంబ మూల కేంద్ర మాధారంగా ప్రతివాదుల ఆదాయం మార్గం స్వార్జితమా, అదీ గాక, విభజించాలని కోరబడే ఆస్తులు ఉమ్మడి ఆస్తుల ద్వారా సమీకరించుకున్నవా లేక వ్యక్తి గత ఆదాయం నుంచి సమీకరించుకున్నవా అనేది ఇరు పక్షాల వాదనల ఆధారంగా నిర్ణయించబడుతుంది. అందువల్ల ఈ విషయంలో విచారణకు ముందు గానే

నిర్ణయానికి రావడమనేది తొందరపాటే (ప్రి మెచ్యూర్) అవుతుంది. అప్పీలుదారు 1,2 మరియు 3 ప్రతివాదుల కుటుంబ సభ్యుడు కావడంతో, వివాహిత సోదరీమణులైన ఇరువురినీ మినహాయించి నప్పటికి, ఆస్తులను అన్య వ్యక్తులకు (థర్డ్ పార్టీస్) తదుపరి అన్యాకాంతాలు అతని ప్రయోజనాలకు తీవ్రమైన విఘాతము కలుగుతుంది.

3. ఈ విషయమై, దావా పెండింగులో ఉండగా అప్పీలుదారు ఇంజంక్షన్ ఉత్తర్వులు పొందేందుకు అర్హుడే.

4. సివిల్ మిస్లేనియస్ అప్పీలు, తదనుసారం, అనుమతించడమైనది ఐ.ఏ.నెం.109/2015 అనుమతించబడినది.

సివిల్ అప్పీల్, తదనుగుణంగా అనుమతించబడినది.దావాను త్వరగా పరిష్కరించాలని దిగువ కోర్టుకు ఆదేశించడమైనది.

5. ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడిన సందర్భంలో సి.యం.ఏ.యం.పి.నెం. 752/2016 నిరుపయోగమైనదిగా పరిగణిస్తూ ముగించడమైనది.

*శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి.న్యాయమూర్తి*

*జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి.*

తేదీ: 09-08-2016.